## 1000 పడకల ఆసుపత్రి నిర్మాణం




మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 8 జూలై 2024 పేజీలు 8


## పేదలకు అత్యున్నత ప్రమాణాలతో

# మెరుగైన వైద్యం



- 1000 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలన
- ఏడాదిలోగా కొత్త ఆసుపత్రి ప్రారంభం
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజ నర్సింహ్మ



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యున్నత ప్రమాణాలతో కూడిన మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ్మ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న 1003 పడకల జనరల్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. మెడికల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ ఇంజనీరింగ్ అధికారి నిర్మాణ వివరాలు మ్యాప్ ద్వారా వివరించారు. నిర్మాణ వివరాలు తెలుసుకుని మంత్రి ఆధికారులకు తగు సూచనలు చేశారు. ఈ ఏడాది చివరిలోగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొత్తగా నిర్మాణం చేస్తున్న జనరల్ ఆసుపత్రి 1003 బెడ్ లు, ఎం.సి.హెచ్ లో 220బెడ్ లు కలిపి 1225 బెడ్ లకు గాను అధనగా డాక్టర్లు, సిబ్బంది, టెక్నీషియన్‌లు, ఫార్మసిస్టులు ఇతర సిబ్బంది అదనంగా 600 పై చిలుకు అవసరం వుంటుందని,ప్రభుత్వం అదనపు సిబ్బంది నియామకం కు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని గద్వాల, నారాయణ పేట, నాగర్ కర్నూల్ లో మెడికల్ కాలేజీల్లో అన్ని వసతులు కల్పనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పి.హెచ్.సి., సబ్ సెంటర్, ఏరియా ఆసుపత్రులు, బోధన ఆసుపత్రి,లో అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. సామాన్యులు సర్కార్ దవాఖానా నాది అనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కృషి చేస్తోందని, అన్ని ఆసుపత్రుల్లో వైద్య పరికరాలు, మందులు, అదనపు సిబ్బంది, డైట్ ఇతరత్రా సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 9 న ముఖ్యమంత్రి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి పై ప్రజా ప్రతినిధులు, జిల్లా యంత్రాంగం తో చర్చించి సాగు నీటి ప్రాజెక్ట్ లు, విద్య, వైద్య రంగం, పర్యాటక రంగ అభివృద్ధికి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి తదితర అంశాలపై సమీక్ష చేయనున్నట్లు మంత్రి రాజా నరసింహ్మ తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తీసుకో వలసిన చర్యలపై జిల్లాల వారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంత్రి వెంట ఆసుపత్రిని సందర్శించిన వారిలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి.మధు సుధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి. డి.జానకి, అదనపు కలెక్టర్‌లు శివేంద్ర ప్రతాప్, ఎస్.మోహన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కృష్ణ, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.జీవన్ తదితరులు ఉన్నారు.



## పాలమూరు అభివృద్ధిపై సిఎం ఫోకస్



**- 9న రేవంత్‌రెడ్డితో అభివృద్ధిపై సమీక్ష - వైద్య ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజ నర్సింహ్మ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి దామోదర రాజ నర్సింహ్మ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఇతర శాఖల ప్రగతిపై ఈ నెల 9వ తేదీన ఈ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులతో సిఎం సమీక్ష సమావేశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా దామోదర్ రాజ నర్సింహ్మ మొట్టమొదటి సారి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పాత కలెక్టరేట్‌లో నిర్మాణం పనులు జరుగుతున్న 1000 పడకల అధునాతన సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. మంత్రి రాజ నర్సింహ్మను రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందరి బోయి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొత్త కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో నాగర్ కర్నూల్ ఎం.పి డా॥ మల్లు రవి, శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, వీర్లపల్లి శంకర్, కె. రాజేష్ రెడ్డి, వాకిటి శ్రీ హరి , జి.మధు సూదన్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి, డా॥ ఫర్నిక రెడ్డి, డా॥ వంశీ కృష్ణ, తూడి మేఘా రెడ్డి, మాజీ శాసన సభ్యులు సంపత్ కుమార్, సాగు నీటి శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందరి బోయి, నాగర్ కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
8 జూలై 2024

## మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి

### రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీ ఎమ్మెల్యేలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేయనున్నట్లు ఎంపీ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గేటు ఎన్ హెచ్ 765 నుండి పోల్కంపల్లి శివారు వరకు 21 కోట్ల నిధులతో ఫోర్ లైన్ బీటీ రోడ్డు రెండు కోట్ల 50 లక్షల నిధులతో నూతన కూలింగ్ పాల బూతు నిర్మాణానికి ఎంపీ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కొండారెడ్డిపల్లి గ్రామం తో పాటు మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచ నున్నట్లు వారు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సకాలంలో పనులను పూర్తి చేయుటకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. ఈ ప్రాంతంలోని రైతులకు సాగునీటి వనరులను మెరుగుపరచనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎనుముల కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు పులిజాల కృష్ణారెడ్డి లాలు యాదవ్ వేమారెడ్డి బొజ్జ కృష్ణారెడ్డి సంబంధిత శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం అందజేత



**చారకొండ :** మండల కేంద్రానికి చెందిన రాగిఫని శ్రీనివాసులు చారి గత కొద్ది రోజులుగా అనార్యోగంతో బాధపడుతున్నాడు. ఈవిషయాన్ని తెలుసుకొన్న 1994-95 బ్యాచ్ చెందిన పదవ తరగతి స్నేహితులు శనివారం తన స్నేహితుని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకొన్నారు. ఆర్థిక సహాయం రూ.50 వేల చెక్కును తన స్నేహితుడు శ్రీనివాసులుచారికి అందజేశారు. కార్యక్రమంలో నారోజు రవిచారి, జమ్మికింది బాల్ రామ్ గౌడ్, కేశమోని శంకర్ గౌడ్, పగిల్ల ఆనంద్, చింతపల్లి పాండు, గుండె స్కైలాబ్ గౌడ్, జెల్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి గ్రామానికి ఎటువంటి అనుమతులు, పత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఆదివారం తెల్లవారుజామున పట కున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వాకిటి రామకృష్ణ నల్గొండ జిల్లా డిండి వాగు నుంచి జూపల్లికి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ రాజశేఖర్ హెచ్చరించారు.

# ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయి.

### - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు అన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని బాబు జగజీవన్ రావ్ భవనంలో రెండవ రోజు కుల వివక్ష పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 10 ఏళ్లలో 15.లక్షల కోట్లు మాఫీ చేసిన బిజెపి ప్రభుత్వం. ప్రజల సొమ్మును పెట్టుబడిదారులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం దోచిపెడుతుందని, ముఖేష్ అంబానీ గౌతమ్ అంబానీ ఇతర పెట్టుబడిదారులకు 10 ఏళ్లలో 15 లక్షల కోట్లు మొండిబకాయల కింద మాఫీ చేయడం జరిగిందన్నారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రావు భవనంలో రెండవ రోజు ఆదివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతుల్లో భాగంగా సామాన్య ప్రజలు నుంచి ప్రభుత్వాలు పెట్టుబడుదారులు ఏ విధంగా దోపిడీ చేస్తున్నారు.అనే అంశంపై ఆయన బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జియో నెట్వర్క్, ఎయిర్టెల్ నెట్వర్క్, ఇలా అనేక ప్రైవేట్ నెట్వర్క్ కంపెనీలు సామాన్య ప్రజల నుండి వేల కోట్లు దోపిడీ చేస్తున్న ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. జియో కంపెనీ రీఛార్జి ఫీజులు పెంచారని, దీని ద్వారా ఒక్క మే నెల ఆదాయం 7500 కోట్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. జియో నెట్ వర్క్ మార్కెట్లోకి తీసుకురావడానికి అంబానీ 1170 కోట్లు బ్యాంకుల ద్వారా అప్పులు తీసుకున్నారు. 15 ఏళ్లు అవుతున్న నేటికీ బకాయలు చెల్లించడం లేదన్నారు. అంబానికి 3 లక్షల కోట్లు, గౌతం అంబానికి 5 లక్షల కోట్లు, మరో ఇతరులకు మొత్తం 10.ఏళ్లలో 15. లక్షల కోట్లు మొండిబకాయలు చూపిస్తూ నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు మాఫీ చేసిందని గుర్తు చేశారు. సహజ వనరుల సైతం కార్పొరేట్ సంస్థలకు దోచిపెడుతుందన్నారు. సహజ వనరుగా భూమిలో లభించే బొగ్గు ప్రైవేట్ కంపెనీలకు అప్పగించారు. ప్రభుత్వం సేకరించినప్పుడు టన్ను విలువ 4 వేల రపాయలు ఉంటే ఈరోజు ప్రైవేట్ కంపెనీకి అప్పగించిన తర్వాత టన్ను విలువ 30 వేలకు విక్రయిస్తున్నారని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలం ఇవ్వడానికి పాలకులకు, ప్రభుత్వాలకు ఇష్టం ఉండదు. కానీ మందుల కంపెనీలకు వేల ఎకరాలు ధారా దత్తం చేయడానికి ఆసక్తి చూపుతున్నారని అన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సామాన్య ప్రజలను సొమ్మును బడా కార్పొరేట్ కంపెనీలు దోచుకుంటున్న కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ప్రతి ఒక్కరు చైతన్యవంతమై దోపిడీ దారి నుంచి బయటపడే మార్గాలు ప్రయత్నాలు తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కాశన్న, కార్యదర్శి పరశురాములు, ఉపాధ్యక్షులు గుండె మల్లేష్, రైతు సంఘం జిల్లా నాయకులు దేశనాయక్, సిఐటియు నాయకులు ఎస్ మల్లేష్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, ఆంజనేయులు, హనుమంతు, రాజు నిర్మల , రజిత తదితరులు ఉన్నారు.

## మాదిగలు అణగారిన వర్గాల కోసం పనిచేసే ఏకైక సంఘం ఎమ్మార్పియిస్.

### - ఎమ్మార్పియిస్ జిల్లా అధ్యక్షులు సొట కాశీ




**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** మాదిగల అనగారిన వర్గాల కోసం పనిచేసే ఏకైక సంఘం ఎంఆర్పిఎస్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నారు ఎమ్మార్పీఎస్ 36 దినోత్సవ సందర్భంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు మరియు అణగారిన వర్గాల సమస్యలపై పోరాడే ఏకైక సంఘం ఎమ్మార్పియిస్ అని అన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ అన్న పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసుకొని ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జీ బుక్కపురం మహేష్ మాదిగ మరియు సీనియర్ నాయకులు జిలకర సాంబయ్య, కొంకి విజయ్, ఉల్పర శ్రీరాములు, మల్లయ్య, సిఎచ్.వెంకటయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల రాజగోపాల్, గుద్దటి బాలరాజు, కొండల్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుద్దటి ప్రవీణ్ మాదిగ, గాలిగూటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెస్ ఎఫ్ శ్రీకాంత్, రాజు, అనిల్, శంకర్, గణేష్ పాల్గొన్నారు.

## గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గా

### డాక్టర్ ఆంజనేయలుగౌడ్ ను నియమించే యోచనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మాజీ శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ను గద్వాల బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ గా నియమించే యోచనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నట్లు తెలుస్తున్నది. పార్టీ కి నమ్మకంగా ఉంటూ ఉస్మానియాలో జేఏసీకీ నాయకత్వం వహించి ఉద్యమాలు చేసిన అనుభవం. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, విధానాలను ఎప్పటి కప్పుడు తన వ్యాసాల ద్వార ప్రజలకు వివరించడంతో పాటు మంచి వాగ్దాటితో దూసుకేళ్లడం న్యాయశాస్త్రంలో పీహెచ్డీ చేసిన ఉన్నత విద్యావంతుడు కావడంతో పాటు గద్వాల నియోజక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో మాజీ ముఖ్యమంత్రి ఆంజనేయ గౌడ్ ను పరిగణంనలోకి తీసుకుంటారని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. డాక్టర్ ఆంజనేయ గౌడ్ 2018లో బీసీ కమీషన్ సభ్యులు గా ఉన్న సమయంలో గద్వాల నియోజక వర్గంలో ఊరూరా తిరిగి మంచి పట్టు సాదించుకుని ఎమ్మెల్యే టికెట్ ఆశించాడు. అప్పటి రాజకీయ పరిణామాల దృశ్య అధిష్టాన హమితో పార్టీ ఆదేశాలకు కట్టుబడి అప్పుడు పోటి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి విజయానికి కృషి చేశాడు.అనంతరం ఆంజనేయ గౌడ్ సేవలను గుర్తించి తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ ఆంజనేయలుగౌడ్ ను తెలంగాణ రాష్ట్ర శాట్స్ చైర్మన్ గా నియమించారు.అనంతరం 2023ఎన్నికల్లో మక్తల్ ఎన్నికల ఇంచార్జ్ గా, ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికలలో కొల్లాపూర్ ఎన్నికల ఇంచార్జ్ గా పార్టీ బాధ్యతలు అప్ప చెప్పడంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన బండ్ల కృష్ణ మ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లడంతో ఇక్కడ పార్టీ కార్యకలాపాల నిర్వహణకు సమర్థుడైన ఆంజనేయ గౌడ్ కు ఇంచార్జ్ బాధ్యతలు అప్ప చెప్పడానికి గులాబీ దళపతి నిర్ణయం తీసుకోనున్నారని సమాచారం.

## మొహరం పండుగ సందర్భంగా శాంతి సమావేశం ఏర్పాటు చేసిన మరికల్ ఎస్ఐ కృష్ణయ్య.



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రజలంతా కుల మతాల అతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# నేడు జడ్చర్ల బంద్

**- గుండం పూడ్చివేతకు నిరసనగా ధార్మిక సంఘాల పిలుపు**



**జడ్చర్ల, మేజర్ న్యూస్ :** బాదేపల్లి పెద్దగుట్టపై రంగనాయక స్వామి ఆలయం ఎదురుగా ఉన్న గుండం గూర్చివేతకు నిరసనగా ధార్మిక సంఘాలు నేడు పట్టణ బంద్ కు పిలుపునిచ్చారు. ఆదివారం పాత బజార్ హనుమాన్ దేవాలయంలో హిందూ ధర్మ ప్రసంగాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రంగనాథ స్వామి ఆలయం ముందున్న గుండం పునరుద్ధరణలో భాగంగా విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల బందుకు పిలుపునివ్వాలని తీర్మానం చేశారు. ఆయా సంస్థల ప్రధాన ప్రతినిధులకు సమాచారం ఇచ్చారు. దీంతో వ్యాపార సంఘాలు, విద్యాసంస్థలు ఆమోదం తెలిపాయి. అదే విధంగా రంగనాయక స్వామి దేవాలయ పరిరక్షణ తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ మెంబర్లుగా కాల్వ రామ్ రెడ్డి, బొమ్మలనాగార్జున, ఈటె శ్రీను, నరేష్, సంతోష్ చారి, శివకుమార్, ఎడ్ల భరత్ గౌడ్, నరసింహ ముదిరాజ్, శ్రీనివాస్ , బాలరాజు, శంకర్, శ్రీనివాస్ యాదవ్, కిరణ్, విక్కీ, శివ, రఘు, బాలగౌడ్, మురళీకృష్ణ, ఎడ్ల రాఘవేందర్ గౌడ్, యాదగిరి యాదవ్, నరేష్, బాలరాజ్, రాఘవేందర్, ప్రతాపరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో హిందూ ధార్మిక సంఘాల ప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## కాలనీ లో పందులు స్వైర విహారం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రం లో కాలనీ లలో మురుగు కాల్వల్లో పందుల గుంపులు గుంపులుగా సంచరిస్తూ అ ఁ రి శ ఁ ు ్ర బ, ఁ ం చేస్తున్నాయి. ఎక్కడ పడితే అక్కడ పందులు సంచరిస్తుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా బీసీ కాలనీలో ఈ బెడద ఎక్కువగా ఉంది. మురుగు కాల్వల్లో పందులు సంచిరించి ఆ బురదతో వీధుల్లోకి వస్తున్నాయి. కొన్నిసార్లు ఇళ్లలోకి వెళ్లిన సందర్భాలూ ఉన్నాయి. వీధుల్లో చిన్న పిల్లలు ఆటలాడుకోవడానికి కూడా లేకుండాపోయింది. వీధుల్లో పందుల సంచారం అధిక కావడంతో రోగాలు ప్రబలే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందులను ఊరికి దూరంగా తరలించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణవాసులు కోరుతున్నారు.

## ఎంపీ డీకే అరుణమ్మ కృతజ్ఞతాభినందన సభను జయప్రదం చేయండి. - రఘువీర్ యాదవ్

**కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది మరియు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పిలుపు.**



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు మాకం సురేందర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సభ్యులు సమావేశం తర్వాత పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీ రఘువీర్ యాదవ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ గౌడ్, రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు కెంచే ఉదయభాను పి రామచంద్రయ్య ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ సుంకు ఉమేష్ కుమార్ తదితరులు తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు ఒకటి గంటలకు నారాయణపేట మెట్రో ఫంక్షన్ హాల్ దగ్గర ప్రారంభమయ్యే కృతజ్ఞతాభినందన సభకు ముఖ్యఅతిథిగా డి కె అరుణమ్మ మరియు రాష్ట్ర నాయకులు నామాజీ కొత్త కాపు రతంపన్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ మరియు రాష్ట్ర జిల్లా పదాధికారులు పాల్గొనాల్సిందిగా శ్రీ రఘువీర్ యాదవ్ పిలుపునిచ్చారు.

# రైస్ మిల్లర్లు మానసికంగా ధైర్యంగా ఉండాలి

**- అన్ని సమస్యలు త్వరలోనే సర్దుకుంటాయి**
**- ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన రైస్ మిల్లర్ల కుటుంబాలను**
**- పరామర్శించిన ఉమ్మడి జిల్లా సంఘం నాయకులు**



మదనాపురం, మేజర్ న్యూస్ : రైస్ మిల్లర్లు మానసికంగా ధైర్యంగా ఉండాలని , త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కారమవుతాయని ఆ దిశగా సంఘం నాయకులందరూ కృషి చేస్తున్నారని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రైస్ మిల్లర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలోని మదనాపురం మండలం గోపాన్‌పేట గ్రామంలో గత నాలుగు రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందిన రైస్ మిల్లర్ వెంకటేష్ గౌడ్ , ఆత్మకూరు పట్టణానికి చెందిన రాజశేఖర్ రెడ్డి కుటుంబాలను ఆదివారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైస్ మిల్ వ్యాపారంలో నష్టాలతో పాటు ప్రభుత్వానికి బాకీ పడిన బియ్యం చెల్లింపులో ఒత్తిడితో మానసికంగా ఇబ్బందులు పడుతున్నా రైస్ మిల్లర్లు ఆందోళనకు గురై గుండెపోటుతో మృతి చెందారని వారన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన నాయకులు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన వారిలో హనుమకొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గణపతిరెడ్డి, వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షులు దార హరినాథ్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు శేఖర్ రెడ్డి, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు కన్నయ్య శెట్టి, వనపర్తి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్వనాథం వెంకటరమణ, రైస్ మిల్లర్లు రాముని రాజు, గుంత రమణ, బచ్చు వెంకట రమణ, వెంకటేశ్వర్ రెడ్డి, గంగాధర్ శెట్టి, భాస్కర్, ప్రసాద్, కృపాకర్ రెడ్డి, బీమా భాస్కర్ తదితరులు ఉన్నారు.

## బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

**- అక్కడికక్కడే మృతి చెందిన అన్నదమ్ములు**



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి సమీపంలో జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఆర్టీసీ బస్సు బైకును ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు తెలిపిన వరాలు లా ఉన్నాయి. మృతి చెందిన ఇద్దరు అన్నదమ్ములు మండలంలోని బూరుపల్లి గ్రామానికి చెందిన మొగులయ్య యాదవ్ ,లక్ష్మయ్య యాదవ్ ఇరువురు సొంత అన్నదమ్ములు బతుకుతెరువు కోసం జిల్లా కేంద్రానికి వెళ్లి కూలి పనులు చేస్తూ జీవనం గడిపేవారు అని తెలిపారు .సొంత గ్రామమైన బూరుపల్లి గ్రామానికి చేరుకొని వరి నాటు వేయడానికి భూమి సిద్ధం చేసి అన్నదమ్ములు ఇద్దరు ద్విచక్ర వాహనంపై మహబూబ్నగర్ తిరుగు ప్రయాణం అవుతుండగా మహబూబ్నగర్ నుంచి మద్దూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ అతివేగంతో అజాగ్రత్తతో బస్సును నడుపుతూ ద్విచక్ర వాహనంపై వెళుతున్న వారిని ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. అంతకుముందు నిరుపేద కుటుంబాలకు చెందిన మో గులయ్య ,లక్ష్మయ్య కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యులైన కేశవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జెండావిష్కరణ చేసిన నాయకులు**



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి నీలహల్లి చరణ్ మాదిగ మరియు ధరూర్ మండల అధ్యక్షులు సాయిలు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందాకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి నీలాహల్లి చరణ్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని ఆధార అభిమానాలను పొంది సుదీర్ఘకాలంగా నిలబడిన రాజకీయేతర ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని ఈ సంధర్భంగా వారు తెలిపారు. అట్టడుగు ప్రజలకు న్యాయం చేకూర్చినప్పుడే రాజ్యాంగానికి ఒక అర్థం ఉంటుంది. డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ స్పూర్తితో భారతదేశంలో మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్భవించిన మహా ఉద్యమమే మాదిగ దండోరా ఉద్యమం అని అందులో భాగంగానే సామాజిక అస్తిత్వ ఉద్యమాల్లో దండోరా ఉద్యమం చారిత్రకమైనదని అన్నారు. మాదిగ మరియు ఉపకులాల్లో ఆత్మస్థైర్యం,ఆత్మగౌరవానికి మాదిగ, మాదిగ ఉపకులాలే కాకుండా దోపిడీకి, అణచివేతకు గురైన కులాలలో కూడా పోరాట స్పూర్తిని నింపిన ఉద్యమ చరిత్ర మాదిగ దండోరా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధరూర్ మండల అధ్యక్షులు సాయిలు, జిల్లా ప్రచార కార్యదర్శి నీలహల్లి చరణ్ మాదిగ, గ్రామ అధ్యక్షులు గద్వాల శంకర్, ప్రధాన కార్యదర్శి పరశురాముడు, కర్రెన్న,నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షులు నెట్టెంపాడు గోవిందు, నాయకులు, చిన్న తాయప్ప, శ్యామ్,నర్సింహ,గోపాల్, స్వామి, భరత్, రాము, వినోద్, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్, వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**- ప్రజలు, రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలి.**
**- మంత్రుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, ప్రజలకు ప్రభుత్వ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని, అలాగే వర్షాకాలంలో ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకుని చెరువులు, కుంటలకు సాగునీటిని మళ్లించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఇరిగేషన్ అధికారులు చూడాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఇరు శాఖల అధికారులకు పిలుపునిచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వైద్య ఆరోగ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇంచార్జీ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, ఎంపీ మల్లు రవి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలతో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల గ్రామంలో ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**అయిజ మేజర్ న్యూస్ :** ఆదివారం ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఐజా మండల పరిధిలోని ఉప్పల గ్రామంలో దండోరా జెండా ఆవిష్కరణను గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రూపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం. ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దండోరా జెండా ఎగరవేసి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు, పెన్షన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిది. అదేవిధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరాబాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు ఆయన ఎనలేని కృషి చేశారు. ఈ కార్యక్రమంలో.. ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామంలోని యూత్ పాల్గొన్నారు.

### ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం




**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం దగ్గర ఆదివారం ఘనంగా నిర్వహించారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సురేష్ మాదిగ జెండా ఎగరవేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బరిగెల బాలయ్య దేవయ్య బాలు శ్రీనివాస్ బహదూర్ జంగయ్య రవీంద్ర భీమ్రాజ్ సురేష్ అంజి బంగారు తదితరులు పాల్గొన్నారు.

## అనిరుద్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

### - కాంగ్రేస్ సేవాధళ్ అసెంబ్లీ ఇంచార్జి సురేష్ గౌడ్



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని జడ్చర్ల నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అభిమానుల ద్వార ముఖ్యమంత్రిని డిమాండ్ చెద్దామని అందులో మన యంగ్ డైనమిక్ లీడర్ ప్రజల శ్రేయస్సుకోరే మంచి మనసున్న మహారాజు మన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి జనంపల్లికి మంత్రి పదవి ఇవ్వాలని సోషల్ మీడియా ద్వారా డిమాండ్ చేద్దామని కాంగ్రెస్ సేవాదళ్ అసెంబ్లీ ఇంచార్జి సురేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి మంత్రి అయితే మన జడ్చర్ల నియోజక వర్గంతో పాటు పాలమూరు జిల్లా బాగా అభివృద్ధి చెందుతుందని గమనించాలని అన్నారు. మీరు అందరు కుడా మీ వంతుగా పార్టీలకు అతీతంగా సహకరించి మన గొంతు ముఖ్యమంత్రికి వినిపించేటట్టు సోషల్ మీడియా లేదా ఇతర అంశాల ద్వార ప్రమోషన్ చేద్దాం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కోరుకుంటున్నారు అని అన్నారు.

## నేడు టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాక



**మహబూబ్‌నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మహబూబ్‌నగర్ జిల్లా కార్యవర్గ సమావేశం సోమవారం ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఉంటుందని ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్, వర్కింగ్ అధ్యక్షుడు గండిటి నర్సింహులు, జిల్లా కార్యదర్శి గోపాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు పసుపుల శ్రీనివాస్, మెట్టుకాడి ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అథితులుగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా ఇన్‌ఛార్జ్ మామిడి సోమయ్య హాజరైతున్నట్లు వారు తెలిపారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి బసవ పున్నయ్య, జాతీయ కార్యదర్శి పులిపలుకుల ఆనందం, కోశాధికారి వెంకటేశ్వర్లు, జాతీయ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సీనియర్ జర్నలిస్టులు పాల్గొంటారు అని తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల సమస్య, రైల్వే పాసులు, హెల్త్ కార్డులు, పెన్షన్ సమస్యలపై చర్చ ఉంటుందని అన్నారు. అదేవిధంగా జిల్లా మహాసభ నిర్వాహణ, సభ్యత్వ నమోదుపై సమావేశంలో చర్చించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని వారు కోరారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### - మందకృష్ణ జన్మదిన వేడుకలు



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఎం.ఆర్.పి.ఎస్ 30వ ఆవిర్భావ వేడుకలతో పాటు వ్యవస్థాపకుడు మందకృష్ణ జన్మదిన వేడుకలను సైతం జడ్చర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్, ఇతర కుల సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నీవల్ల అర్పించారు. అనంతర ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కోడుగల్ యాదయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు టైగర్ జంగయ్య, బాలరాజు, కొంగలి నాగరాజు, కరాటే శీను, మాదిగ ఎంప్లాయిస్ సంఘం జిల్లా నాయకులు కొంగలి మోహన్ రాజు, మాదిగ యువ నాయకులు కొంగలి శ్రీకాంత్, భీమ్ రాజు, కృష్ణ, మల్లేష్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ యువ నాయకులు వినోద్, ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## స్ప్రే వ్యవసాయ డ్రోన్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు.!



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో జానంపేట గ్రామానికి చెందిన యువకులు ప్రోప్రైటర్ మారుతి వ్యవసాయంకు సంబందించిన స్ప్రే డ్రోన్ ను వెంకటాపూర్ గ్రామం లో ప్రారంభించారు. ఇట్టి ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిగా శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ని ఆహ్వానించారు. బీరం రాజశేఖర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి షాప్ ను ప్రారంభించారు. బీరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు వరి చేనులో మందులు స్ప్రే చెయ్యడంలో డ్రోన్ లు చాలా ఉపయోగపడుతాయి. అలాగే పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మినుములు చేళ్లకు మందులు పిచుకారి చేయడం లో రైతులకు చాలా రకాలుగా ఉపయోగపడుతుంది. అని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోగలరని వారు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో... శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు ఈరపాగ కురుమన్న, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటస్వామి, శ్రీ రంగాపూర్ సింగల్ విండో డైరెక్టర్ నరసింహ, మరియు ఆనంద్, విజయ్, ప్రసన్న కుమార్, మరియు వెంకటాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఈరపాగ అనురాధ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతురాలి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లి%శ్రీ%కొడయ్యగారి వెంకటస్వామి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామనాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండయ్యగారి వెంకటస్వామి, మండల కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మెంటపల్లి శంకర్ నాయుడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిన్న గౌడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మరియు వెంకటాపూర్ గ్రామ నాయకులు ప్రసన్న కుమార్, విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బుక్క ఆనంద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.

## జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** గత నెల 30న, హైదరాబాద్ గౌలిపుర ప్లే గ్రౌండ్ లో జరిగిన రాష్ట్రస్థాయి తగ్గాఫ్ వార్ క్రీడా ఎంపికలో మక్తల్ యస్.సి గర్ల్స్ హాస్టల్ బాలికలు పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీయస్థాయి తగ్గా ఆప్ వార్ పోటీలకు తొమ్మిది మంది బాలికలు ఎంపిక అయినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం తెలిపారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు ఈనెల మూడు నుండి ఐదు వరకు తమిళనాడు రాష్ట్ర తిరుచన్ గోడ్ లో జరిగిన జాతీయస్థాయి తగ్గాప్ వార్ క్రీడలలో తొమ్మిది మంది బాలికలు పాల్గొని, తగ్గ ఆప్ వార్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు హరిశంకర్ గుప్తా చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు పొందారని బి.గోపాలం తెలిపారు, ఆదివారం వారిని పోలీస్ స్టేషన్ ఆవరణలో మక్తల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చంద్రశేఖర్, యస్ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, కృష్ణ యస్.ఐ యం డి.నవీద్ సర్టిఫికెట్ అందించి, వారిని అభినందించారు. జాతీయస్థాయిలో పాల్గొన్న బాలికలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, తెలంగాణ రాష్ట్ర తగ్గాఫ్ వార్ అసోసియేషన్ కన్వీనర్ ఎం.బ్రహ్మానందం, జిల్లా డివైయస్ఓ వెంకటేష్ శెట్టి, జిల్లా తగ్గ ఆప్ వార్ అధ్యక్షుడు తాన్ సింగ్, ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం, నిర్వాహన కార్యదర్శి సి.అమ్రేష్ అభినందించారు.

## నేడు పేటకు ఎంపి డికె అరుణ రాక..

**నారాయణపేట టౌన్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ విజయంలో భాగ్యస్వామ్యులైన ఓటర్ మహాశయులకు కృతజ్ఞత అభినందన సభ మెట్రో ఫంక్షన్ హాల్ లో మధ్యహ్నం ఏర్పాటు చేయడం జరిందని దాదాపు 500 మంది బైక్ ర్యాలీ తో అంబేద్కర్ సరికిల్ నుండి పాత బస్టాండ్ దగ్గర సవర్కార్ సర్కిల్ చేరుకొని అటునుండి చిట్టెం నర్సిరెడ్డి చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదగా మెట్రో గార్డెన్ ఫ్యాంక్షన్ హాల్ లో బహిరంగ సభ కు నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జిల్లా పార్టీ నాయకులు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి నారాయణపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వివిధ కుల సంఘాల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్ రతంగ పాండు రెడ్డి, సత్య యాదవ్, సత్య రఘుపాల్ రెడ్డి తదితరులు కోరారు.

# ప్లాట్ల సమస్య పరిష్కరించాలి

## - రఘువీర్ యాదవ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ప్రస్తుత కలెక్టర్ కాంప్లెక్స్ అనుకొని విస్తరించబడి ఉన్న 58, 60 సర్వే నెంబర్లలో దాదాపు 14 ఏళ్ల కింద కిస్తుల వారిగా జమ చేసుకొని కొనుక్కున్న ప్లాట్ల సమస్య పరిష్కారానికి పార్లమెంట్ సభ్యులుగా కృషి చేయాలని పార్లమెంటు సభ్యులు డికే.అరుణ కు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు. సంబంధిత రెవెన్యూ సర్వేయర్ అధికారుల పొరపాట్ల వల్ల కోర్టు కేసులో పెండింగ్లో వేసి వాళ్లు నిర్మాణాలు చేసుకొనకుండా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పార్లమెంటు సభ్యురాలుగా సంబంధిత రెవెన్యూ అధికారులకు, సర్వే ఆధికారులకు తగు సూచనలు ఇచ్చి ఎన్నికైన ప్రజాప్రతినిధుల సహకారంతో దాదాపు 225 కుటుంబాలకు కుటుంబాల యొక్క ప్లాట్ల హద్దురాళ్ళ ను యధావిధిగా ఉంచేలా చూడాలని కోరారు. పట్టా సర్వే నెంబర్లు అయినా 58, 60 సర్వే నెంబర్లతో పాటు ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 31 చుట్టూరా ఉన్న ప్రైవేటు పట్టాదారుల భూములను కొలిపించి బౌండరీలు ఫిక్స్ చేయించి వాళ్ళ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.భవాని కాలనీ అనుకుని ఉన్న సాయి భారతి కాలనీ ప్లాట్ల ఇబ్బందులను తొలగించడానికి తగు సహాయ సహకారాలు అందించాలని కోరారు. నారాయణపేట పర్యటనకు వచ్చినప్పుడు ఈ ప్లాట్ ఓనర్ల కొరకు కాస్త సమయాన్ని కేటాయించి వారి ఇబ్బందుల గురించి వినతులు అందుకోవాలన్నారు.

## మొహరం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

### యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మొహరం ఉత్సవాలను ప్రజలంతా కలిసిమెలిసి భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. అదివారం ఉదయం మక్తల్ పోలీస్ స్టేషన్ లో యస్.ఐ భాగ్య లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం మత పెద్దలతో శాంతి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యస్.ఐ మాట్లాడుతూ... మొహరం పండుగ సందర్భంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అని ప్రజలంతా కుల మతాల కతీతంగా ప్రశాంత వాతావరణంలో పండగలను జరుపుకోవాలని ప్రతి ఒక్కరూ పరమత సహనం పాటిస్తూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పీర్ల దగ్గరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఉత్సవ కమిటీ వాళ్లకు సూచించారు. పీర్ల చావడీల వద్ద నిర్వాహకులతో పాటు వాలంటీర్లను నియమించాలని సూచించారు. ఎవరైనా అవాంఛనీయ సంఘటనలు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ డైవర్షన్ తో పాటు, పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని యస్.ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## హిందూ సంఘటన కోసం సంగం పనిచేస్తుంది ఆర్ఎస్ఎస్

### పాలమూరు విభాగ కార్య వాహ పత్తికొండ రాము



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** హిందూ సంఘటన కోసం స్వయంసే ఒక సంఘ వ నిచే న స్తు న్న ద ని ఆర్ఎస్ఎస్ పాల మూరు విభాగ కార్య వాహ పత్తికొండ రాము అన్నారు. ఆదివారం స్థానిక యోగ భవనంలో జరిగిన గురుదక్షిణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 99 సం..రాలుగా దేశంలో హిందూ సంఘటన కొరకు సంఘం పనిచేస్తూ ఉన్నది. కాషాయ ధ్వజ నీడలో లక్షలాది కార్యకర్తల యొక్క త్యాగం, సమర్పణ వలన సంఘం నిరంతరం పనిచేస్తూ ఉన్నది. మన ప్రాచీన పరంపరకు ప్రతీకయైన పవిత్ర భగవాధ్వజాన్ని మనం గురువుగా స్వీకరించి సమాజంలో దేశభక్తిని,త్యాగాన్ని, సమర్పణా భావాన్ని నింపడం కోసం మనం సంఘంలో శ్రీ గురుపూజోత్సవ కార్యక్రమం ను నిర్వహిస్తున్నాము. అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## - ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, మన ఊరు మనబడి పేరుతో పనులు నత్త నడకగా సాగుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్ వనపర్తి పట్టణ కమిటీ సమావేశం ఆదివారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు అందజేయాల్సిన రెండు జతల యూనిఫాంలకు గాను ఒక జత యూనిఫామ్ మాత్రమే అందజేశారని, ఒక జత యూనిఫామ్ తో రోజు శుభ్రం చేసుకుని రాగలరా అని ఆయన ప్రశ్నించారు. తక్షణమే మరొక జత యూనిఫామ్ విద్యార్థులకు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. పాఠ్యపుస్తకాలు కూడా పూర్తిస్థాయిలో అందలేదని కొంతమంది విద్యార్థులకు గత సంవత్సరం పాఠ్యపుస్తకాలను అందజేశారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక చదువు కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ , ఫీజు రియంబర్స్మెంట్ రూ.6500 కోట్లు విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై చిత్తశుద్ధితో తక్షణమే ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి ,పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్ షిప్ , ఫీజు రీయింబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య హక్కు చట్టాన్ని ప్రైవేటు విద్యాసంస్థలు అమలు చేయడం లేదని, ప్రైవేటు విద్యాసంస్థల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలంటే విద్య హక్కు చట్టాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులను ఆర్టీవో అధికారులు తనిఖీలు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వనపర్తి డివిజన్ కన్వీనర్ వంశీ, టౌన్ నాయకులు అరవింద్,చరణ్, గణేష్, సురేందర్, బన్ని, జస్వంత్, వి.చరణ్,భాను ప్రకష్,నాని తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో కర్రెమ్మ గుడి దగ్గర ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ జెండావిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ .... మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం, అసమానతలు రూపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం అని, ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా వనపర్తి కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగిందని, అలాగే ప్రతి గ్రామ గ్రామాన జండా ఆవిష్కరణలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గంధం నాగరాజు మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు గట్టు స్వామి మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి) వనపర్తి జిల్లా కో కన్వీనర్ కొమ్ము చెన్నయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎం.డి బాలమియా, మైనార్టీ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు చుక్క సతీష్ ,బీసీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - జెండావిష్కరణ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నీలహల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్ మాదిగ పాల్గొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి రాము మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో అంటరానితనం అసమానతలు రూపుమాపుటకై ఆత్మగౌరవం హక్కులకై నినదీస్తూ ఏర్పాటు చేసినదే దండోరా ఉద్యమం. ఆత్మగౌరం హక్కులకై పోరాడుతూనే ఎస్సీ 59 ఉపకులాల ప్రజల హక్కులకై ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపట్టి నేటికీ 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా గట్టు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం,మందకృష్ణ మాదిగ జన్మదినం ఒకే రోజు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.అందులో భాగంగానే కేక్ కటింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఒకప్పుడు కులం పేరు చెప్పుకోవాలంటేనే సిగ్గు పడుతున్న ఈ సమాజంలో మాదిగ ప్రజలు కులం పేరు చెప్పుకునే స్థాయికి ఎదిగారంటే అది కేవలం మందకృష్ణ మాదిగ పుణ్యమే అని అన్నారు.ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం చేపడుతూనే వృద్ధులకు, వికలాంగులకు,పెన్షన్లు పెంచుటకు మందకృష్ణ మాదిగ కృషి వెలకట్టలేనిది.అదేవిధంగా గుండె జబ్బుల పిల్లలకై హైదరాబాదులో భారీ ఎత్తున ఉద్యమం చేపట్టి ఆనాటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో గుండె జబ్బుల పిల్లల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆరోగ్యశ్రీ పథకం వచ్చేందుకు మందకృష్ణ మాదిగ కి ఎనలేని కృషి చేశారు. ఈరోజు ఈ ప్రైవేట్ హాస్పిటల్ లో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేద ప్రజలకు సేవలు వర్తిస్తున్నాయంటే అది కేవలం మందకృష్ణ మాదిగా పుణ్యమే అని అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు మందకృష్ణ మాదిగకి ఎంతో కాలంగా రుణపడి ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగన్, మన్యం, జగనాథ, పవన్, రంగస్వామి, నర్సింహులు, పుచ్చు నర్సింహులు, డ్రైవర్ జమ్మన్న,సురేష్, బుచ్చి నర్సింహులు,కొమ్ము రంగస్వామి,రెలింగ్, శివ,తదితరులు పాల్గొన్నారు.

# సమధిలో ధ్యానము చేస్తున్న స్వామీజీనీ బయటకు తీసిన పోలీసులు





**నారాయణ పేట మేజర్ న్యూస్ :** మద్దూరు మండల పరిధిలోని రేనివట్ల గ్రామ సమీపంలోని బ్రహ్మం గారి మఠం గత 10 సంవత్సరాల క్రితం సాకలి హనుమంతు తన సొంతం మఠం నిర్మించడం జరిగింది అక్కడ హన్మంతు అనే స్వామీజీ ప్రతిరోజూ పెద్ద మొత్తంలో భక్తులకు ఆధ్యాత్మిక విలువలు అహింస సిద్ధాంతాల గూర్చి భక్తులకు చేపేవాడని అక్కడ భక్తులు చెప్తున్నారు గత శుక్రవారం రోజు మధ్యహ్నం ప్రతి సంవత్సరం లాగ జీవ సమాధిలోకి వెళ్లి మూడు రోజులు భూమిలోపల ధ్యానం చేస్తూ ఉన్న విషయాన్ని కొంతమంది పోలీసులకు సమాచారం ఇచ్చారు ఈ విషయం తెలుసుకున్న నారాయణపేట జిల్లాడిఎస్పీ లింగయ్య పేట సిఐ శివ శంకర్ కోస్గి సిఐ వివిధ మండలాల ఎస్సైలు పెద్ద మొత్తంలో మఠం దగ్గర చేరుకొని స్వామీజీ నీ ధ్యానంనుండి బయటకు రప్పించారు అనంతరం మిడియా సమావేశంలో డిఎస్పీ లింగయ్య మాట్లాడుతూ సాకలి హన్మంతు స్వామీజీ శుక్రవారం తన మఠంలో నిర్మించున్న సమాధిలోకి వెళ్లి మూడు రోజుల నుండి ధ్యానం చేస్తూ ఉన్నారన్నారు అయన ఆరోగ్య రీత్యా భాగనే ఉన్నట్లు తెలిపారు ఇక మీదట భూమిలోపల ధ్యాన్యం చేయడం మంచిది కాదన్నారు అనంతరం స్వామిజి ఆవరణ బయటకు వచ్చి తాను ఆరోగ్యంగానే ఉన్న నేను ప్రతి సంవత్సరం లాగ ఈ సంవత్సరం కూడా ధ్యానం కోసం సమాధిలోకి వెళ్ళడం జరిగిందిన్నారు మఠం ఆవరణలో పెద్ద మొత్తంలో కర్ణాటక మహారాష్ట్ర తెలంగాణ ప్రాంతాల భక్తులు ఉన్నారు.

# అభివృద్ధిలో పీర్జాదిగూడ ఆదర్శం

● మౌలిక సదుపాయల కల్పనకు పెద్దపీట

● నియోజకవర్గం అభివృద్ధికి కృషి

● శ్రీ సాయి నగర్ కమ్యూనిటి హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 07)ః మౌలిక సదుపాయల కల్పన,అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు పీర్జాదిగూడ కార్పొరేషన్ ఆదర్శంగా నిలిచిందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీలో నూతన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు,మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు దిక్సూచిగా నిలించిందన్నారు. 24 గంటలు నాణ్యమైన కరెంట్,ఫ్లై ఓవర్లు, ఐటి, ఫార్మ, అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని అన్నారు.మిషన్ భగీరథ ద్వారా రిజర్వాయర్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రతి గడపకు మంచి నీరు అందించిన ఘనత కె సి ఆర్ గత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి కట్టుబడి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఉన్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి కొన్ని మాసాలు గడుస్తున్నా ఏ మాత్రం అభివృద్ధి పై దృష్టి పెట్టడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, బచ్చ రాజు, మద్ది యుగేందర్ రెడ్డి,కౌడె పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంతరెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, అలవాల దేవేందర్ గౌడ్, జావీద్ ఖాన్, డివిజన్ అధ్యక్షులు బాలరాజు, వెంకన్న,శ్రీనివాస్, కిరణ్, మల్లం వెంకటేష్ గౌడ్,సాయి నగర్ అసోసియేషన్ అధ్యక్షుడు బింగి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నవీన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వీసీల నియామకంలో ప్రభుత్వ జాప్యం సరికాదు

● ఇంచార్జ్ వీసీలతో యూనివర్సిటీలలో సమస్యలు పరిష్కారం కావు ● పూర్తి స్థాయి వీసీ లతోనే యూనివర్సిటీలలో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి

● ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 07)ః తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల ( వీసీ) ల నియామకం చేయడంలో ప్రభుత్వం చేస్తున్న జాప్యం వల్ల యూనివర్సిటీలల్లో విద్యా ప్రమాణాలు తగ్గనున్నాయని , ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్ అధికారులకు మే 21వ తేదిన రాష్ట్రంలోని యూనివర్సిటీలకు అదనపు బాధ్యతలు ఇస్తూ ఇంచార్జ్ వీసీలుగా నియమించిందని అన్నారు.దాదాపు రెండు నెలల క్రితమే యూనివర్సిటీ వీసీ పోస్టుల కోసం దరఖాస్తులు స్వీకరించిందని, కేవలం 15 రోజులు మాత్రమే



ఇంచార్జి వీసీ లు అని ఆలోపు సెర్చ్ కమిటీల సమావేశాలు ఏర్పాటు చేసి పూర్తి స్థాయి విసీలను నియమిస్తామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు సెర్చ్ కమిటీ సమావేశాలు నిర్వహించేలా, వీసీ ల నియామకాలు జరిగేలా దృషి పెట్టడం లేదని వారు ప్రశ్నించారు, ఐఏఎస్ ఇంచార్జ్ వీసీలకు ఇప్పటికే వారికి శాఖల పరమైన పూర్తి బాధ్యతలు ఉన్న నేపథ్యంలో వారిని ఎక్కువ కాలం ఇన్చార్జ్ వీసీలుగా ఉంచవద్దని వారిని విద్యార్థులు కలిసి సమస్యలు చెప్పలేరని,యూనివర్సిటీ లో వారు సరైన నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారని పేర్కొన్నారు.ఇంచార్జ్ వీసీల వల్ల యూనివర్సిటీలో విద్యా ప్రమాణాలు మెరుగు పడవని,విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో యూనివర్సిటీ లకు పూర్తిస్థాయి వీసీలను నియమిస్తూ,అన్ని సెర్చ్ కమిటీలు సమావేశం అయి, వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలకు త్వరితగతిన పూర్తి స్థాయి వీసీ లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నామినేట్ పదవుల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక గుర్తింపు

● మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముదావత్ చందర్, డైరెక్టర్ నరేష్ రాథోడ్



మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్ రాథోడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముదావత్ చందర్,

బషీరాబాద్ మేజర్ న్యూస్ (జులై 07)ః ప్రత్యేక రాష్ట్ర సాధనలో అనేక కేసులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని తెలంగాణ ఉద్యమకారులు బషీరాబాద్ ముదావత్ చందర్, నరేష్ రాథోడ్ అన్నారు. 10 సంవత్సరాల పాలనలో ఒక్కరోజు కూడా ఉద్యమకారుల ప్రస్తావన లేకుండా పోయిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో కనివిని ఎరుగని రీతిలో అనేక పోరాటాల ద్వారా రాష్ట్రం సాధించుకున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా ఎనలేని కృషిచేసిన ఉద్యమకారులకు గుర్తింపు ఇవ్వడం తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి పిఎసిఎస్ వైస్ ఛైర్మెన్ అజయ్ ప్రసాద్ కృషి మరువనిదన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన సమయంలో సకలజనుల సమ్మె, వంటవరపు, బందులు, రాస్తా రోకలతో కూడిన కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బషీరాబాద్ మండల ప్రాంతంలో కూడా తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులుగా గుర్తించి మార్కెట్ కమిటీ నామినేట్ పదవులలో వైస్ చైర్మన్‌గా ముదావత్ చందర్, డైరెక్టర్ గా నరేష్ రాథోడ్, ఉద్యమకారులుగా గుర్తించి నామినేట్ పదవులు ఇవ్వడం ఆనందం కలిగించే విషయం అన్నారు.

## కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యార్థులకు ఇబ్బందులు



కుదురుమళ్ల పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 7):

మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం కుదురుమళ్ల గ్రామంలో పాత పాఠశాల భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించారు. కూల్చిన పాత భవనం రాళ్లు, మట్టిని తొలగించకపోవడంతో విష సర్పాలకు అవాసంగా మారే దుస్థితి నెలకొందని గ్రామస్థులు మడిగే శ్రీనివాస్, పెద్ద లక్ష్మణ్, శ్రీనివాస్, నర్సిములు అన్నారు. ఓ వైపు అధికారులు ప్రభుత్వ పాఠశాలల దగ్గర ఎలాంటి చెత్తచెదారం లేకుండా చూడాలని చెబుతున్నా కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విద్యార్థులకు గ్రహపాటుగా మారిందన్నారు. పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలిచి ఉండటంతో విద్యార్థులు ఆటలు ఆడుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి, సదరు కాంట్రాక్టర్‌కు తెలిపినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మన ఊరు–మనబడి కార్యక్రమంలో మంజూరైన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయకుండా నామమాత్రపు పనులతో చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. అధికార పార్టీ కాంట్రాక్టర్ కావడంతో తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల ఆవరణలో రాళ్లు, మట్టిని తొలగించాలని డిమాండ్ చేశారు.

## నేడు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

● మాలి విజయ్‌కుమార్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 07)ః దోమ మండలకేంద్రంలోని రైతు వేదికలో నేడు సాయంత్రం4 –00గంటలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని దోమ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండలప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం



ఎమ్మార్పీస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 7): ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిక జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఎన్నో మలుపులు తిరిగిన ఎమ్మార్పీస్ ఉద్యమంతో ఎన్నో సంక్షేమ పథకాలను కులాలకు అతీతంగా పేద ప్రజలకు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్కప్ప, కార్యదర్శి ఆర్.అంజి, కొడంగల్ మండల అధ్యక్షుడు అశోక్, దౌల్తాబాద్ మండల అధ్యక్షుడు నరేందర్, నాయకులు శ్రీగౌడ్, నాగప్ప, క్రిష్ణ, భీమేశ్, ఎంఎస్ఎఫ్ నాయకులు మహేశ్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ పరీక్షలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 7): కొడంగల్ పట్టణంలోని ఏఎస్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ పొందిన విద్యార్థులకు ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు నిర్వహించినట్లు శిక్షణ కేంద్రం నిర్వాహకుడు పద్మనాభారెడ్డి తెలిపారు. లాంగ్ టర్మ్ కోర్సులు పీజీడీసీఏ, సీడీఈవో, ఏడీటీజీఎస్‌టీ పూర్తి చేసుకున్న 55 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 40 మంది హజరైనట్లు తెలిపారు.

## సంస్కృతి టౌన్ షిప్‌లో వైభవంగా జగన్నాథ రథోత్సవం



రథాన్ని లాగుతున్న మాధవి లత, కొండల్ రెడ్డిలు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 07) :

పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో ఆదివారం స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు ఆధ్వర్యంలో జగన్నాథ రథోత్సవం రంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవి లత, స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొని ప్రత్యే పూజలు చేశారు. అనంతరం మాధవి లత, బోయపల్లి కొండల్ రెడ్డిలు మొదట రథాన్ని తాళ్ళతో లాగి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ చిన్న వయసులోనే కరాటే నేర్చుకోవాలని మాస్టర్ కేశవ్ అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్ పిలుపునిచ్చారు. జడ్చర్ల మండల పరిధిలోని లింగంపేట ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. లింగంపేట్ గ్రామానికి చెందిన కరాటే విద్యార్థి ప్రణవికి ఆరెంజ్ బెల్ట్, మధుప్రియ,హర్షిత ,అక్షర ,ఐశ్వర్య మనోహర్, శిల్పలకు ఎల్లో బెల్ట్స్ లకు ఎంపిక అయ్యారు. కరాటే లో బెల్ట్ సాధించిన విద్యార్థులకు ఫౌండర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ శ్రీనివాస చారి, మాస్టర్ శివకుమార్ యాదవ్‌లు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

## న్యూ అపోలో ఫార్మసీ మెడికల్ షాప్ ప్రారంభం

**- ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్**



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** చిన్నంబావి మండలం కేంద్రంలోని వెలగొండ గ్రామంలో వెంకట కృష్ణారెడ్డి మరియు వీరస్వామి కలిసి సంయుక్తంగా నిర్వహిస్తున్న న్యూ అపోలో ఫార్మసీ (మందుల దుకాణం ) ప్రారంభోత్సవానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త కళ్యాణ్ కుమార్ న్యూ అపోలో ఫార్మసీ యాజమాన్యులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు మంచి మెడిసిన్ అందించాలనే సదుద్దేశంతో వెలగొండ గ్రామంలో న్యూ అపోలో ఫార్మసీ మెడికల్ షాప్ ను నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్, మండల సీనియర్ నాయకులు మందడి చిదంబరం రెడ్డి, వెలగొండ ఎంపీటీసీ మహాదేవ్ గౌడ్, మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు ఇంద్రారెడ్డి, కిరణ్ కుమార్ గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి కి అధిక సంఖ్యలో పాల్గొనండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి నరహరి ముదిరాజ్**

**ధన్వాడ మేజర్ న్యూస్ :** నేడు 10.00 గంటలకు మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్.వై. ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం ధన్వాడ మండల కేంద్రము లోగల స్థానిక బస్టాండ్ ఆవరణలో నిర్వహించబడును. కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హాజరుకాగలరని కోరారు. తదుపరి ధన్వాడ నూతన తహశీల్దార్ కార్యాలయము నందు కళ్యాణ లక్ష్మి , శాది ముబారక్ పథకం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ కార్యమాన్ని కి డాక్టర్.చిట్టెం.పర్ణిక రెడ్డి విచ్చేయుచున్నారు.కావున మండల కాంగ్రెస్ పార్టీ సోదరులందరు మీయొక్క గ్రామాలలోగల లబ్ధిదారులను మీతో పాటు తీసుకురాగలరని అదేవిధముగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమమునకు హాజరుకాగలరని కావాలి. నరహరి ముదిరాజ్ అధ్యక్షుడుమండల కాంగ్రెస్ పార్టీ, ధన్వాడ జెట్రెం.లక్ష్మయ్య గౌడ్ పట్టణ అధ్యక్షుడు తెలిపారు.

### ప్రభుత్వ కస్తూర్బా గురుకుల పాఠశాలలో నాణ్యమైన భోజనాన్ని పెట్టాలి.

**జిల్లా సిపిఐ నాయకులు సిపిఎం వెంకటేష్ ముదిరాజ్ డిమాండ్**

ధన్వాడ మేజర్ న్యూస్ : ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గురుకులను పాఠశాలను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల తో పాటు భోజనాన్ని నాయకులు చేశారు. పలు వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా సిపిఐ నాయకులు పి వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాయనమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. పలు వసతులతో పాటు జిల్లా స్థాయి అధికారులు నెలకొకసారి తనిఖీలతోపాటు బస కార్యక్రమాన్ని కూడా చేయాలని ఆయన కోరారు. ప్రస్తుత కురుస్తున్న వర్షాకాలంలో దోమకాటు నివారణకు పలు చర్యలు తీసుకోవాలన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు ప్రిన్సిపాల్ కూడా రోజుకొకరు బస చేసే కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలన్నారు.

## మాజీ మంత్రి చేసిన అరాచకాన్ని ప్రజలు మరిచిపోలేదు

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అభివృద్ధి పేరిట నియోజకవర్గంలో చేసిన అవినీతి, అరాచకాన్ని ఇంకా ప్రజలు మరిచిపోలేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యేపై మాజీ మంత్రి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. డబ్బులు తీసుకొని డబుల్ బెడ్ రూమ్ లు అమ్ముకున్న చరిత్ర మీదన్నారు. డబ్బుల్ బెడ్ రూం లో జరిగిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి మా కార్యకర్తలపై కేసులు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ట్యాంక్ బండ్ అభివృద్ధి పేరుమీద కోట్లాది రూపాయలను తిన్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా పలు పనులకు శంకుస్థాపన చేశారని విమర్శించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నట్లు తెలిపారు. మీ ఫ్లెక్సీలు తీయడం మాకు అవసరం లేదన్నారు. గత పదేళ్ల పాలనలో ప్రతిపక్షాల ఫ్లెక్సీలు లేకుండా చేశారని ఆరోపించారు. ఎంపీ ఎన్నికల్లో బీజేపీ పార్టీతో బేరం కుదుర్చుకొని నియోజకవర్గంలో కేవలం 13వేల ఓట్లు సాధించుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవుపలికారు. సమావేశంలో డీసీసీ మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జె.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## వర్గీకరణ పోరుకు అండగా ఉంటాం

**- తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం (టి ఎమ్ జె ఎఫ్)**



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ఏబిసిడి వర్గీకరణ పోరుకు అండగా ఉంటామని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి సురేందర్ మాదిగ, నగేష్ మాదిగ అన్నారు. ఏబిసిడి వర్గీకరణ ఉద్యమం 30 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవం ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించారు. లోయర్ ట్యాంక్బండ్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ అమరుల చిత్రపటాలకు టి ఎమ్ జె ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలన్నీ మాదిగలకు న్యాయం చేస్తామని పేర్కొంటూ ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయే తప్పా చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎంపీ ఎన్నికల ముందు భారత ప్రధాని మోడీ సైతం హామీ ఇచ్చారని, అమలు చేసి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, రాజన్న, బాలు పాల్గొన్నారు.

## పాఠశాల ఆవరణలో నూతన షెటర్స్ ని నిర్మించండి

**- ప్రస్తుతం ఉన్న స్కూల్ షెటర్స్ రీటెండర్ వేయండి. - మహమ్మదాబాద్ గ్రామ యువజన సంఘాల సభ్యులు..**

**- మహమ్మదాబాద్ మండల గ్రామస్తులు.**




**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో నూతన షాపులు నిర్మిస్తే నిరుద్యోగులు ఏదైనా షాప్ పెట్టుకుంటారు పాఠశాలలో ఉన్న స్కూల్ షట్టర్స్ ని రీటెండర్ వెయ్యండి అంటున్న మహమ్మదాబాద్ గ్రామంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు మహబూబ్నగర్ జిల్లా మహమ్మదాబాద్ గ్రామంలో ఉన్న యువకులందరూ ఆదివారం నాడు పాఠశాల లో స్కూల్ షెటర్స్ రీటెండర్ విషయమై సమావేశమై తీర్మానించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో గల షెటర్స్ ని కొంతమందికి లీజుకి ఇచ్చారు. అప్పటినుంచి ఇప్పటివరకు కొన్ని సంవత్సరాలు అవుతున్న పాఠశాల యాజమాన్యం షట్టర్స్ ని రీ టెండర్ వెయ్యలేరని. ఇప్పుడైనా రీ టెండర్ వేస్తే కొంతమంది నిరుద్యోగులు ఏదైనా షాప్ పెట్టుకుని జీవనోపాధి పొందుతారని అలాగే ఖాళీ స్థలంలో నూతన షెట్టర్స్ నిర్మించండి అని పాఠశాల హెడ్మాస్టర్ కి మెమోరాండమిచ్చుటకై అందరూ తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పైపులైన్ లీకేజితో వృధాగా పోతున్న త్రాగునీరు



**నారాయణ పేట టౌన్, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లోని డిసిసిబి బ్యాంక్ సమీపంలో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో మంచినీరు వృధాగా పోతోంది. నడి రోడ్డులో పైప్‌లైన్ లీకేజీ మరమ్మత్తు కోసం గుంతని తవ్వి అలాగే వదిలేశారు. ఆదివారం సాయంత్రం మంచి నీటి సరఫరా రావడం తో తవ్విన గుంతలో నీరు చేరి కలుషితంగా మారింది. ఆ నీరంతా అక్కడి నుంచి రహదారి పొడవునా ప్రవహిస్తోంది. నీరుకుంటను తలపిస్తోంది. నీరు వృథా అవుతున్నా అధికారులుకాని సిబ్బందికాని పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా త్వరగా మరమ్మతులు చేపట్టి తాగునీరు కలుషితం కాకుండా చూడాలని పట్టణవాసులు కోరుతున్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్,
మూసాపేట, కౌకుంట్ల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757